


**12 వ వార్డు ప్రజలందరితో కలిసి హోలి సంబురాలు నిర్వహించిన పులిమామడి మమత**

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం 05, మార్చి, 2026 పేజీలు: 04

# మాదిగలకు రాజ్యసభ కేటాయించాలి

## వజ్రేష్ యాదవ్‌కు ఎమ్మార్పీఎస్--ఎంఎస్‌పీ వినతి

**బోడుప్పల్, మార్చి 4(నేటి ఫోకస్ న్యూస్):**

ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో మాదిగలకు రాజ్యసభలో ఒక స్థానం కేటాయించాలని డిమాండ్ చేస్తూ బోడుప్పల్‌లో నిరసన చేపట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. లోక్‌సభ ఎన్నికల్లో మాదిగలకు ఒక్క టికెట్ కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ అన్యాయం చేసిందని నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు కేశపాగ రాంచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ, మేడిపల్లి మండల అధ్యక్షులు బండారి సాయి మాదిగ, బోడుప్పల్ సర్కిల్ నాయకులు మైసగాళ్ల శివ, జిల్లా సీనియర్ నాయకులు కోరపాక అంజి, ఏనూతుల నాగేష్ మాదిగ, రసమళ్ల యాదగిరి, సిల్వేరు శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు సలోమి, పంగ రమేష్, మల్లేష్, ఉపేందర్, అంజనేయులు, చిన్న, అజయ్, రమేష్, యాకన్నా తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భద్రత యాజమాన్యాలదే బాధ్యత

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 04**



ప్రభుత్వ,ప్రైవేట్ విద్యా సంస్థల్లలోని హాస్టల్లలో ఉండి చదువుకునే విద్యార్థులు, ఇంటి నుండి వచ్చిపోయి చదువుకునే విద్యార్థుల యొక్క భద్రత ఆయా సంస్థల బాధ్యులు, యాజమాన్యాలదేనని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి అన్నారు. ఇటీవల తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట స్కూల్ హాస్టల్లో ఉండి చదువుకుంటున్న 5వ తరగతి విద్యార్థులకు జరిగిన సంఘటనపై విషయ సేకరణ నిమిత్తం బుధవారం పాఠశాలను సందర్శించి తోటి విద్యార్థులు, బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు, యాజమాన్యంను సంప్రదించి సంఘటనపై ఆరాతీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు,ఆర్డర్స్,విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యా సంస్థల పని రోజుల్లల్లోని పని వేళల సమయాల్లో డే స్కాలర్స్ మరియు ఆయా విద్యా సంస్థలు నిర్వహించే హాస్టల్ వసతిలో ఉండి విద్యనభ్యసించే విద్యార్థుల యొక్క పూర్తి బాధ్యత, భద్రత ఆయా విద్యా సంస్థల బాధ్యులు, యాజమాన్యాలు చూసుకోవలసి ఉంటుందని సూచించారు. విద్యా సంస్థలు విద్యార్థులకు భయం లేని ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరంగా, స్వేచ్ఛగా, ఆరోగ్యకరమైన పోటీతత్వంతో కూడిన విద్యార్జన పొందుటకు కావలసిన సౌకర్యాలను, పరిస్థితులను కల్పించాలని సూచించారు.

# యోగిత వివాహ వేడుకకు రాజకీయ ప్రముఖుల హాజరు



**పీర్జాదిగూడ,మార్చి 4 (నేటి ఫోకస్ న్యూస్):**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కుటుంబంలో శుభకార్యం వైభవంగా జరిగింది. ఆయన అన్న రమేష్--ఉదయశ్రీ దంపతుల కుమార్తె యోగిత వివాహ వేడుక పీర్జాదిగూడలోని శ్రీ పలని కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బతి సుభాష్ రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్లు తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, వివాహ వేడుక సాంప్రదాయబద్ధంగా ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# విద్యా కమిషన్ లోని అసంబద్ధ సిఫారసులను తొలగించాలి

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు నాగభూషణం

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 04:**

విద్యా కమిషన్‌లోని అసంబద్దసిఫారసులను తొలగించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు నాగభూషణం డిమాండ్ చేశారు. విద్యా కమిషనలు చైర్మన్ గా వ్యవహరిస్తున్న ఆకునూరి మురళి ఆధ్వర్యంలో రూపొందించిన ప్రతిపాదనలో గల కొన్ని అంశాలు ప్రభుత్వ విధానానికి కొంత ఉపయోగకరంగా ఉన్నప్పటికి అనేక సూచనలు ఆచరణ సాధ్యం కానివిగా ఉన్నాయన్నారు. కమిషన్ లో ప్రధానంగా మండలాన్ని యూనిట్ గా తీసుకొని ఒక్క మండలంలో లేదా 4 పాఠశాలతో ఉండాలనే ప్రతిపాదన గ్రామీణ విద్యార్థులకు విద్యను దూరం చేసే చర్య అన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని 45 శాతం నుండి 75 శాతం వరకు పెంచే ప్రతిపాదన విద్యార్థులపై మానసిక ఒత్తిడిని పెంచి డ్రాఫ్ అవుట్ లు పెరిగే ప్రమాదం ఉండన్నారు. ఉపాధ్యాయ



శిక్షణకునంబంధించిన కొన్ని సూచనలు జీతాయ స్థాయి నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. వివిధ ప్రవేశ పరీక్షలను రద్దు చేయడం కార్పొరేట్ విద్యా వ్యవస్థలకు ఊతమిచ్చే చర్యగా అభివర్ణించారు. ఒకే క్యాంపస్ లో 1500 మందికి పైగా విద్యార్థులతో పాఠశాలు నిర్వహించడం ఆచరణ సాధ్యం కాదన్నారు. ఉపాధ్యాయులను ఐదు సంవత్సరాల కాంట్రాక్ట్ పద్దతిలో నియమించి, ఆ తర్వాత పనితీరు ఆధారంగా కొనసాగింపు ఇవ్వాలనే ప్రతిపాదన అన్యాయమని, వేతనాలు అధికంగా ఉన్నాయని తగ్గించాలని సూచించడం దారుణమని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఫీజురీయింబర్స్ మెంట్ ను రద్దు చేయాలనే ప్రతిపాదన పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం అవుతుందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ లోని పలు సిఫారుసులు విద్యారంగాన్ని ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా ఉన్నాయని ఆయన అరోపిస్తూ, అసంబద్ధ సిఫారసులను తొలగించి రాష్ట్ర ప్రజల, విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా విధానాలను పునర్విమర్శించాలని ఆయన డిమాండ్ చేశారు.







# టీ.లింగంపల్లి ప్రాథమిక పాఠశాలకు కలర్ ప్రింటర్ బహుకరన

### ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించండి - పాలిటెక్నీకల్ లైబ్రరీయన్ గోవింద్ రావు

**అందోల్ :** రేగోడ్ మండలం టీ.లింగంపల్లి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలకు కలర్ ప్రింటర్ ను మాజీ సర్పంచ్ దొండి రావు తనయులు సాఫ్ట్ వేర్ శాంరాయినోళ్ళ వైశాలి - పాలిటెక్నీకల్ లైబ్రరీయన్ గోవింద్ రావు,విజన్ ఆంధ్ర అందోల్ నియోజకవర్గం జర్నలిస్ట్ సంతోష్ రావు బ్రదర్స్ పాఠశాల ఉపాధ్యాయులు దినకర్ కు అందజేశారు.ఈ సందర్భంగా గోవింద్ రావు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోదిస్తారని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చేరిపించాలని అన్నారు.తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణతో ఉండేవిదంగా చూడాలని అన్నారు.గ్రామంలోని విద్యావంతులు చదువుకునే వారిని ప్రోత్సహం అందించాలని అన్నారు.అనంతరం పాఠశాల బృందం వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో శివాజీ రావు, జైపాల్ రెడ్డి,సుభాష్ రావు,ఓసిం,లింగప్ప,చంద్రయ్య,అయ్యూబ్,అమృత్ రావు,దత్తురావు, అంజి,ఆమెర్,మల్లేశం,బస్వరాజ్,మైపాల్, దావీద్, శాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



# కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల ఆనంద్ కుమార్ లకు సన్మానం

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 04:**

కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ లను కల్వకుర్తి బిసి ఉద్యోగుల సంఘం, బీసీ ఉద్యమకారుల సంఘం, బీసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తి మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు ఉన్నారు.



## గద్దర్ విగ్రహా ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి - మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 04:**

కల్వకుర్తి పట్టణంలో మార్చి 8న ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహావిష్కరణ కరపత్రాలను కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వారు గద్దర్ అని కొనియాడారు. మార్చి 8న జరిగే గద్దర్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవిష్కరణ కమిటీ చైర్మన్ శర్మ ,జేఏసీ చైర్మన్ సదానంద గౌడ్, బొజ్జన్న గోపాల్, సంజీవ, రజిత, తదిత పాల్గొన్నారు

# మార్వాడిల అభివృద్ధి కి సంపూర్ణ సహకారం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్

**ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చ్ 4**



అమీనాపూర్ బీరంగూడ డివిజన్ పరిధిలో ఉంటూ సమాజం అభివృద్దద్ధి కి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న మార్వాడిలా అభివృద్ధి కి సంపూర్ణ సహకారం అందిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందరుపేర్కొన్నారు. హోలీ పునస్కరించుకొని తమ నివాసనికి వచ్చి శు భాకాంక్షలు తెలిపిన కుమావత్ సమాజం మార్వాడిలకు అభినందనలు తెలియజేశారు ఈసందర్బంగా అయన మాట్లాడుతూ మార్వాడి సమాజం తమ ప్రాంతంలో 50 సంవత్సరాలనుండి ఉంటూ వ్యాపారాలు చేసుకుంటూ సమాజంలో కలసి మెలసి ఉంటారని అలాంటి వారిని తమ ప్రాంత ప్రజలు గా భావించి వారి సమాజనికి అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలియజేశారు.ఈసందర్బంగా రవీందర్ గృహంలో తేనెటీ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ కుమావత్ సమాజం అధ్యక్షులు హనుమన్ లాల్ సమాజం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కృష్ణానగర్లో వైభవంగా హోలీ సంబరాలు

**ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 4**

సదాశివపేట కృష్ణ నగర్ లో వైభవంగా హోలీ పండుగ జరిగింది. రంగులు చల్లు కుంటూ సోదర భావం తో ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు నెమలికొండ వేణు మాధవ్, మాజీ కౌన్సిలర్ గుండు రవి లు ఈ సందర్భంగా స్థానిక సిక్కు సోదరులతో కలిసి సంప్రదాయబద్దంగా తల్వార్ ప్రదర్శించారు.సంజీవని హనుమాన్. అధ్యక్షులు రాజ్ కుమార్, డాక్టర్ రమేష్, నారాయణ, శివాజి యూత్ అధ్యక్షులు రాము, బిక్షపతి, కొత్త రమేష్, ప్రభాకర్ రెడ్డి, మహంతయ్య స్వామి, నర్సింలు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# 12 వ వార్డు ప్రజలందరితో కలిసి హోలి సంబురాలు నిర్వహించిన పులిమామడి మమత



**ఫోకస్ న్యూస్ : వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చ్ 4**

సదాశివపేట పట్టణంలోని పాతకేరి నందు నిర్వహించిన హోలి వేడుకల్లో 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత తన వార్డు సభ్యులందరితో కలిసి ఉత్సాహంగా కోలాటంతో రంగుల పండుగను సంతోషంగా కేరింతల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

ఇట్టి సందర్భంగా 12 వ వార్డు కౌన్సిలర్ పులి మామిడి మమత మాట్లాడుతూ నా యొక్క వార్డు ప్రజలందరూ

ఎల్ల వేళలా సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు.

ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు మాధవి శశికళ, మాధవి, అరుణ, రాణి, అఖిల్, రాఘం అనిల్, గుణాకర్, తాలెల్మ రాము,

సోమ శంకర్, అఖిల్, మనోజ్, అనిల్ రాగం, చిన్న, మొదలగు వారు పాల్గొన్నారు.